క్లుప్తంగా

మా నాన్నను గెలిపించరూ!

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప కుమార్తె హిమని అభ్యర్థన



ఎన్నికల ప్రచారంలో ఎంపీ రెడ్డెప్ప కుమార్తె హిమని, ఎంపీపీ రెడ్డెప్ప, పార్టీ నాయకులు

పెద్దపంజాణి: చిత్తూరు వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడను గెలిపించాలని కోరుతూ ఎంపీ కుమార్తె హిమని ఎన్నికల ప్రచారం చేశారు. సోమవారం మండలంలోని రాయలపేటలో ఎంపీపీ రెడ్డెప్పతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ ఓటర్లను కోరారు. జెడ్పీటీసీ సుష్మకీర్తి, వైస్ ఎంపీపీ ఆంజమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సలహాదారు డాక్టర చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, జిల్లా కార్యదర్శులు సుహేబ్, మాకయ్య, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ సరస్వతి, నాయకులు మునిరాజు, గుర్నాథరెడ్డి, పద్మనాభజెట్టి పాల్గొన్నారు.

జీవన ఎరువులతో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న కంపెనీ అధికారులు

గుడుపల్లె: పట్టు పురుగులు పెంచే రైతులు జీవన ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు పొందవచ్చని బయోఫ్యాక్టర్ హెడ్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం దాసిమానిపల్లెలో రైతు నేస్తం ఆధ్వర్యంలో పట్టు రైతులకు జీవన ఎరువుల వాడకంపై శిక్షణ ఇచ్చారు. పట్టు పురుగు రైతులు మల్బరి తోటలకు జీవన ఎరువులు వేస్తే తక్కువ పెట్టుబడికి ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. పంటలు నాణ్యమైన పద్ధతులలో వస్తుందన్నారు. భూసారం కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. పంటలు సాగు చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పళని, కంపెనీ అధికారులు గంగాధర్, ఆంజనేయులు, అనిల్‌కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

650 మంది ఓటు హక్కు వినియోగం

పలమనేరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు రెండో రోజైన సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో పాల్గొనే పలు శాఖల సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు 650మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 39 మందికి 37మంది ఓటు వేశారు. దరఖాస్తు చేసుకున్న ఇద్దరు మృతి చెందినట్టు ఆర్వో మనోజ్‌రెడ్డి తెలిపారు.

పలమనేరులో గంగచాటు

పలమనేరు: పట్టణంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న తిరుపతి గంగమ్మ జాతరను పురస్కరించుకుని గంగచాటు కార్యక్రమానికి సంబంధించి స్థానిక గంగమ్మ , మారెమ్మ ఆలయాల్లో సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. జాతర సమయంలో అమ్మవారిని దర్శించుకోలేని వారు చాటింపు రోజున పట్టణంలో ఉండరాదని ఏటా ఈ చాటింపు వేయడం ఇక్కడి సాంప్రదాయం. పూజల అనంతరం పవిత్ర గంగా జలాలను పురవీధుల్లో ఊరేగించి గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. ఎన్నికల కోడ్ కారణంగా కార్యక్రమాన్ని హంగూ ఆర్భాటం లేకుండా చేసినట్టు ఆలయ ఈఓ కమలాకర్ తెలిపారు.

టీడీపీ బలవంతపు కండువాలు

- మళ్లీ వైఎస్సార్‌సీపీ గూటికే చేరిన కుటుంబాలు



టీడీపీ నుంచి తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరిన మారేడుపల్లె, పసలమంద గ్రామస్తులు

గంగవరం: మండలంలోని గంగవరం పంచాయతీ మారేడుపల్లె, పసలమంద ఎస్సీ కాలనీలో దాదాపు 30 కుటుంబాలు సోమవారం తిరిగి వైఎస్సార్‌సీపీ గూటికే చేరాయి. రెండు రోజులు క్రితం ఆ కుటుంబాలను ప్రలోభాలకు గురి చేసిన టీడీపీ నాయకులు అందరి చేత బలవంతపు కండువాలు వేయించారు. అయితే టీడీపీలో ఉండటం ఇష్టం లేక తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఆంజప్ప, గీత, ప్రమీల, మణి, బాల, క్రిష్టప్ప, దిలీప్, బాలయ్య, సూరి, మనోహర్, ఆంజప్ప, బుజ్జమ్మ, ఆనంద్, జ్యోతమ్మ, లక్ష్మి, జ్ఞానేశ్వర్, సుబ్బమ్మ, సుధాకర్, ఇందు, గుణశేఖర్, వేణు, మోహనమ్మ, ఉమాభారతి, అలేఖ్య, హేమ, విశాలమ్మ, వెంకటేష్, సతీష్, గీత, మునివెంకటమ్మ, సుబ్బమ్మ తమ కుటుంబాలతో సహా వైఎస్సార్‌సీపీలో చేరారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వెంకటేగౌడపై మమకారంతో తిరిగి పార్టీలోకి వచ్చినట్టు చెప్పారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, గిరిరాజారెడ్డి, క్రిష్టప్ప, రెడ్డి, జయరామయ్య, మంజు, ఆనంద, శివన్న, బద్రి, రఘు, ఆంజి పాల్గొన్నారు.

సైకిల్‌కు ఓటు వేస్తే వందేళ్లు వెనక్కి వెళ్లినట్లే



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పావనీగౌడ



ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మి, నాగరాజు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ

వి.కోట: సైకిల్‌కు ఓటు వేస్తే మన జీవితాలు వందేళ్లు వెనక్కి వెళ్లినట్టేనని ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ అన్నారు. సోమవారం మండలంలోని కుంభార్లపల్లె పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలు, మేనిఫెస్టో ప్రతులను అందజేసి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ, చంద్రబాబుకు హామీలు ఇవ్వడమే తెలుసని, అదే జగనన్నకు ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చడమే తెలుసన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తన భర్త ఎమ్మెల్యే వెంకటేగౌడను, ఎంపీ రెడ్డెప్పను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, ఎంపీటీసీ మురుగేష్, సర్పంచ్ సుభాష్, నాయకులు శ్రీరాములురెడ్డి, సురేంద్రగౌడ, రమేష్, బాబు, క్రిష్టప్ప, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు. అలాగే, వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో పంచాయతీలోని చౌడేపల్లె, అంబేడ్కర్ నగర్ , సత్యసాయినగర్ లో కుమారాజా, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం..

గంగవరం: 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలంటూ సోమవారం తమ తమ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. సాయి గార్డెన్ సిటీలోని నివాసం వద్ద గణేష్‌యాదవ్‌ను పెద్దపంజాణి మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచారాల్లో పార్టీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్లేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

బైరెడ్డిపల్లె మండలంలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని పాతపేట సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ, ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలతో అభ్యర్థించారు. అనంతరం మండలంలోని టీఎన్ కుప్పంకు చెందిన టీడీపీ వార్డు సభ్యుడు సుందరప్పతో పాటు రాజప్ప, వేణు, వెంకటరమణ, పవన్, రాజశేఖర్,శీనప్ప, పెద్దబ్బోడు, శంకరప్ప, దినేష్ కుటుంబాలు రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీ నేతలు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు బాలక్రిష్ణగౌడు, రాజప్ప, వెంకటేష్, నారాయణరెడ్డి, దేవేంద్రరెడ్డి, మమత, రూప, క్రిష్టారెడ్డి, రవిచంద్ర, ఎంపీటీసీలు సురేష్, జగదీష్, నాగరాజ, వైఎస్సార్‌సీపీ నేతలు హరి, రవి, దినేష్, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వినోద్, తబ్రాజ్, షాకీర్, ఫైజుల్లా, బైరప్ప, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె: పాతపేటలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

జగనన్న మేనిఫెస్టోతో విశ్వసనీయత



రామకుప్పంలో కరపత్ర ప్రచారం చేస్తున్న దుర్గ, బీసీ నేత భూపేశ్

- టీడీపీ మేనిఫెస్టో బూటకం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ సతీమణి దుర్గ

రామకుప్పం: కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి దుర్గ ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం ఆమె రామకుప్పంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, మేనిఫెస్టోతో ఓటర్లను అభ్యర్థించారు. నిత్యం కుప్పం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించిన తన భర్త భరత్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. విశ్వసనీయతకు అద్దం పట్టేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో మరోసారి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నారన్నారు. నవరత్నాలకు కొనసాగింపుగా నవరత్నాల ప్లస్‌ను ప్రకటించారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. టీడీపీ బూటకపు హామీల మేనిఫెస్టోను ప్రజలు నమ్మరాదని కోరారు. కుప్పం అభివృద్ధికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలోనే కుప్పాన్ని అన్నింటా అభివృద్ధి చేసినట్లు రెవెన్యూ, పోలీస్ డివిజన్ల ఏర్పాట్లు, కుప్పం మున్సిపాలిటీగా అవతరించడం..ఇత్యాది వాటిని ఓటర్లకు వివరించారు. అలాగే ఇదేరోజు రాత్రి మిట్టపల్లెలో భరత్ ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ మురళీకృష్ణ, యువజన విభాగం మండల అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, నేతలు అప్పి, సిద్ధప్ప, ప్రసాద్, నారాయణస్వామి, దేవరాజు, గోపీకృష్ణ, తజుముల్ పాషా, తన్వీద్, జబీవుల్లా, అబ్దుల్, ఏజస్, నయాజ్ పాల్గొన్నారు.

జోరందుకున్న వైఎస్సార్ సీపీ ప్రచారం



ఓయన్ కొత్తూరులో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

గుడుపల్లె: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండంతో వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామాలలో ప్రచారాలు జోరందుకున్నాయి. సోమవారం మండలంలోని ఓయన్‌కొత్తూరు, యామగానిపల్లె, కుప్పిగానిపల్లె , చీకటిపల్లెలో ప్రచారాలు ముమ్మరం చేశారు. ఓయన్ కొత్తూరులో నాయకులు నవరత్నాల పథకాలు, మేనిఫెస్టోతో ఇంటింటా ప్రచారం చేశారు. చంద్రబాబు హామీలను నమ్మరాదని గతంలో జరిగిన ఎన్నికలలో రుణమాఫీ చేస్తామని ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక ప్రజలను వంచించారని గుర్తుచేశారు. మరలా నమ్మి ఓటు వేస్తే ముంచేస్తారని, జగనన్న రాజ్యం వస్తేనే పేదలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుకు ఓట్లేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు దేవప్పనాయుడు, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, నాయకులు శివాజీ, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

కుప్పం అభివృద్ధికి పట్టం



- కంగుంది కుప్పం నుంచి 'కుప్పం' ఏర్పాటు
- 1992లో నియోజకవర్గంగా రూపాంతరం
- మూడు రాష్ట్రాల కూడలి కుప్పం ప్రత్యేకత





పట్టణంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయం

కుప్పం: మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతం.. రాజకీయాలకు ప్రత్యేక గుర్తింపు కలిగిన కుప్పం. దొంగతనానికి వచ్చిన వెంకటపతినాయుడు వంశస్థులు జమీందారులుగా మారి, కంగుంది కోట స్థావరంగా చేసుకోవడంతో కంగుంది కుప్పంగా ఏర్పడింది. వీధి నాటకాలకు పేరుపొందిన కంగుంది కుప్పం కాలక్రమేణా కుప్పం నియోజకవర్గంగా మారింది. రాజకీయాలకు ఏకపక్షంగా నిలుస్తోంది. ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణలతో ఏకపక్ష ధోరణికి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉంది.

కుప్పం నియోజకవర్గంగా ఏర్పాటు

1962లో కుప్పం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. మద్రాసు రాజధానిగా తమిళనాడు రాష్ట్రంగా ఉండేది. విభజన అనంతరం కుప్పంను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ తాలూకా కేంద్రంగా ఏర్పడింది. తాలూకా తరువాత నియోజకవర్గాలను ఏర్పాటు చేశారు. కుప్పం కేంద్రంగా గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాలను కలిపి నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. 2004లో జరిగిన పునర్విభజనలో వి.కోట మండలాన్ని పలమనేరు నియోజకవర్గంలో విలీనం చేశారు. దీంతో నాలుగు మండలాలతో కుప్పం నియోజకవర్గ కేంద్రంగా కొనసాగుతోంది.

కుప్పం ప్రత్యేకతలు

ద్రావిడ భాషల సమ్మేళనంగా కుప్పం పేరుపొందింది. మూడు రాష్ట్రాలను సరిహద్దుగా కలిగి ఉండడంతో తెలుగు, తమిళం, కన్నడ భాషలు ఇక్కడి ప్రజలు మాట్లాడటం పరిపాటి. మూడు రాష్ట్రాల సంస్కృతీ సాంప్రదాయాలు పాటిస్తున్నారు. కంగుందిలో 5వేల చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం కలిగి వుంది. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన కంగుంది కోట, బేటరాయస్వామి దేవాలయం, మల్లప్పకొండ దేవాలయం, ద్రావిడ విశ్వవిద్యాలయం చూడదగ్గ ప్రదేశాలు. అధికభాగం వ్యవసాయ పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. 40 శాతం రాతి కార్మికులుగా ఉన్నారు. వ్యవసాయపరంగా చూస్తే కూరగాయలు, పళ్లు, పూలు ప్రత్యేకంగా సాగు చేస్తారు.

వీరే గతంలో ఎమ్మెల్యేలు

1962లో ఏర్పడ్డ కుప్పం నియోజకవర్గానికి రెండు పర్యాయాలు కమ్యూనిస్టు పార్టీ, రెండు దఫాలు ఇండిపెండెంట్లు, ఒకసారి కాంగ్రెస్, ఏడుసార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 1962లో ఎ.పి.వజ్రవేలు శెట్టి (కమ్యూనిస్టు పార్టీ) గెలుపొందారు. 1967లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన డి.వెంకటేశం1972లో మరోసారి విజయం సాధించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొరస్వామినాయుడు జనతా పార్టీ అభ్యర్థి డి.వెంకటేశంపై గెలుపొందారు. 1983లో శాంతిపురానికి చెందిన ఎన్.రంగస్వామినాయుడు ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. అప్పట్లో రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిమాణాల దృష్ట్యా 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్.రంగస్వామినాయుడు విజయం సాధించారు. అనంతరం 1989 నుంచి ఇప్పటి వరకు చంద్రబాబునాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వస్తున్నారు.

కుప్పంలో మార్పు

1989 నుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా కుప్పం నిలిచింది. ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణాలు కుప్పంలో పెనుమార్పులకు కారణమైంది. తెలుగుదేశంలో ఏర్పడ్డ విభేదాలు, కుప్పం నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన చంద్రమౌళి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఉండడంతో ఆ సామాజిక వర్గం చంద్రమౌళి వైపు మొగ్గు చూపారు. చంద్రమౌళి హఠాన్మరణంతో ఆయన కుమారుడు కేఆర్‌జే భరత్‌కు పార్టీ అధిష్టానం ఇక్కడి పగ్గాలు అప్పగించింది. అలాగే ఆయన్ను చిత్తూరు ఎమ్మెల్సీగా చేయడం, స్థానికంగానే నివాసం ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీ ముద్ర వేయగలిగారు. ప్రధానంగా దశాబ్దాలుగా చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నా, సీఎంగా పనిచేసినా ఆయన కుప్పంలో నివసించకపోవడం, ప్రతిపక్షనేత ప్రాతినిధ్యం వహిస్తున్నా వివక్ష చూపకుండా, రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేవలం నాలుగున్నరేళ్ల కాలంలో వందలాది కోట్లతో అభివృద్ధి చేయడం, ప్రత్యేకించి కుప్పం నియోజకవర్గానికి హంద్రీ–నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తీసుకువచ్చి సరికొత్త చరిత్ర సృష్టించింది. దశాబ్దాల కల సాకారం కావడంతో ప్రజల ఆలోచనా దృక్పథం మారుతోంది. కుప్పం ప్రాంతం యువత జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బెంగళూరు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇవన్నీనూ వైఎస్సార్ సీపీకి సానుకూలంగా మారుతాయేమోనని ఉద్దేశంతో తెలుగుదేశం ఆందోళన చెందుతోంది. ఇటీవల కుప్పం పర్యటనలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మాటలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బాబుకు రెస్ట్ ఇచ్చి తాను ఇక్కడ పోటీ చేయాలని చెప్పడంతో ఓటమి భయంతోనే చంద్రబాబు ప్రజల నాడి ఎలా ఉందో తెలుసుకునేందుకు ఇలా ట్రిక్ ప్లే చేశారనే ప్రజలు పలు విధాలా చర్చించుకున్నారు. తర్వాత తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనలో తానే కుప్పం నుంచి పోటీ చేస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించి ఈ గందరగోళానికి తెరదించారు.

కుప్పం నియోజకవర్గ ప్రొఫైల్...

మండలాలు: 4 (కుప్పం, రామకుప్పం, శాంతిపురం, గుడుపల్లె)

జనాభా 316109 పురుషులు 160780 స్త్రీలు 155455



ఓటర్లు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	విస్తీర్ణం
2,23,104	1,11,231	1,11,857	18	1052 చ.కి.మీ

కుప్పం నియోజక వర్గంలో జూన్ 2019 నుంచి 2023 వరకు వివిధ పథకాల లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ చేయూత	5214	18.92
వైఎస్సార్ కాపు నేస్తం	331	0.75
జగనన్న అమ్మ ఒడి	8426	29.64
జగనన్న విద్యా దీవెన	2775	06.56
జగనన్న వసతి దీవెన	1639	03.38
వైఎస్సార్ పెన్షన్ కానుక	9300	66.88
జగనన్న చేదోడు	348	0.72
జగనన్న తోడు	6522	06.52
వైఎస్సార్ వాహన మిత్ర	166	0.40
ఈబీసీ నేస్తం	47	0.117
వైఎస్సార్ రైతు భరోసా	14094	34.03
వైఎస్సార్ ఆసరా	23866	98.85
వైఎస్సార్ సున్నావడ్డీ	2668	07.39
వైఎస్సార్ భీమా	72	0.92
బ్యాంకులోన్లు	32241	44.06
స్త్రీ నిధి లోన్లు	63093	54.84
ఉన్నతి	913	05.88
వైఎస్సార్ లా నేస్తం	6	0.06
హౌసింగ్	1806	18.95
నాన్ డీబీటీ		
సచివాలయాలు	80	87.50
రైతు భరోసా కేంద్రాలు	77	15.07
వెల్‌నెస్ సెంటర్లు	58	09.1
బల్క్ సెంటర్లు	38	6.00
నాడు నేడు	166	63.92

వైఎస్సార్ సీపీని గెలిపించండి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కుప్పం: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ను గెలిపించాలని ఓటర్లను కరపత్రాలతో అభ్యర్థించారు. దళవాయికొత్తపల్లెలో స్థానిక నేతలు ప్రచారం చేశారు. ప్రభాకర్, టీకే చందు పాల్గొన్నారు.

నైతిక విలువలపై ఉచిత శిక్షణ

పలమనేరు: పట్టణంలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి పాఠశాల స్థాయి పిల్లలకు నైతిక విలువలపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 11వ తేది 9346249011 అనే నంబరుకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు యువతతో ఎమ్మెల్యే సమావేశం

వి.కోట: మండలంలోని ఏకే కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం యువతతో ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, ఎంపీపీ యువరాజు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల్లోని యువత, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

గురజాలపై కేసు నమోదు చేయాలి



రోడ్డుపై ఆందోళన చేస్తున్న ఎస్సీ నాయకులు

గుడిపాల: చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ దళితులను దూషించడంతో సోమవారం మండలంలో దళితనాయకులు, మహిళలు రోడ్డుపై బైఠాయించారు. వారు మాట్లాడుతూ చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ ''మీకు మొగుళ్లను వదిలేస్తారంట కదా..'' అంటూ దళిత మహిళలను దూషించడం చాలా బాధాకరమన్నారు. ఇకపై మండలంలో ఆయన మాట్లాడిన వీడియోలను ప్రతి ఒక్కరికీ చూపిస్తామన్నారు. వెంటనే ఎన్నికల కమిషన్ అతనిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

క్లుప్తంగా

సంక్షేమ సారథిని గెలిపించుకుందాం



ప్రచారంలో అభివాదం చేస్తున్న సునీల్

పూతలపట్టు: సంక్షేమ సారథి జగనన్నను గెలిపించుకుందామని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ తెలిపారు. సోమవారం ప్రచారంలో భాగంగా వావిల్‌తోట పంచాయతీ పరిధిలోని చిన్న బండ్లపల్లెలో ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. ఇంటింటికీ ఆయన వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, సర్పంచుల అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీలు మురళీకృష్ణ, ద్వారకనాథరెడ్డి, సర్పంచ్ మహేశ్వరి, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రరెడ్డి, దొరస్వామి, మోహన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మణి, షణ్ముగం, రాజేష్, రవి పాల్గొన్నారు.



గజమాలతో సునీల్‌కుమార్‌కు స్వాగతం

పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతం

పూతలపట్టు: పోస్టల్ బ్యాలెట్ రెండవ రోజూ ప్రశాంతంగా సాగాయని ఆరో చిన్నయ్య తెలిపారు. ఐరాల 112, పూతలపట్టు 95, తవణంపల్లి 138, బంగారుపాళ్యం 132, యాదమరి 87 నమోదయ్యాయని తెలిపారు. ఇందులో 85 ఏళ్ల పైబడినవారు 05 మంది, దివ్యాంగులు 8 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.

పలమనేరులో గంగచాటు

పలమనేరు: పట్టణంలో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న తిరుపతి గంగమ్మ జాతర పురస్కరించుకుని గంగచాటు కార్యక్రమానికి సంబంధించి స్థానిక గంగమ్మ, మారెమ్మ ఆలయాల్లో సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. జాతర సమయంలో అమ్మవారిని దర్శించుకోలేని వారు చాటింపు రోజున పట్టణంలో ఉండరాదని ఏటా ఈ చాటింపు వేయడం ఇక్కడి సంప్రదాయం. పూజల అనంతరం పవిత్ర గంగా జలాలను పురవీధుల్లో ఊరేగించి గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. ఎన్నికల కోడ్ కారణంగా కార్యక్రమాన్ని హంగూ, ఆర్భాటం లేకుండా చేసినట్టు ఆలయ ఈఓ కమలాకర్ తెలిపారు.

జీవన ఎరువులతో అధిక దిగుబడులు

గుడుపల్లె: పట్టు పురుగులు పెంచే రైతులు జీవన ఎరువుల వాడకంతో అధిక దిగుబడులు పొందవచ్చని బయోఫ్యాక్టర్ హెడ్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం దాసిమానిపల్లెలో రైతు నేస్తం ఆధ్వర్యంలో పట్టు రైతులకు జీవన ఎరువుల వాడకంపై శిక్షణ ఇచ్చారు. పట్టు పురుగు రైతులు మల్బరి తోటలకు జీవన ఎరువులు వేస్తే తక్కువ పెట్టుబడికి ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. పంటలు నాణ్యమైన పద్ధతులలో వస్తాయని తెలిపారు. భూసారం కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. పంటలు సాగు చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పళని, కంపెనీ అధికారులు గంగాధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి

- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పేరావాండ్లపల్లె సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలో కమ్మపల్లె పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి పుంగనూరు ఎమ్మెల్యేగా తనను, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని ఆశీర్వదించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని పేరావాండ్లపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేరావాండ్లపల్లె, గంటావారిపల్లె, పేరావాండ్లపల్లె దళితవాడల్లో మంచినీటి సౌకర్యం, రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ఈగ్రామాలు ఇప్పుడు అభివృద్ధి చెందాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుంధరరెడ్డి, పోకల చంద్ర, డా.శ్రీనివాసులు, సర్పంచ్‌లు నాగరాణి, రాణెమ్మ, నాగిరెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం!

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం స్థానిక వికాస్ పాఠశాలలో శ్రీనివాసపురం ఎమ్మెల్యే శివారెడ్డితో కలిసి మంత్రి ప్రైవేటు టీచర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఎస్టీఎఫ్ సిద్దిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రానున్న ఐదేళ్లలో పుంగనూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ అభ్యర్థిగా బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి పుంగనూరు అభివృద్ధిని అడ్డుకున్న విషయాలను ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. అతనిని ఓడించి గుణపాఠం నేర్పాలన్నారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, నేతలు భాస్కర్‌రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.





పుంగనూరు ర్యాలీలో అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. పుంగనూరు: ప్రైవేటు టీచర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

ఫ్యాన్‌కు రెండు ఓట్లు వేయండి



పులిచెర్లలో ఎంపీ రెడ్డెప్ప ప్రచారం,



సదుం: ఈవీఎం నమూనాలను ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీలో గెలిపించాలని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఎస్టీఎఫ్ సాధిక్, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, మక్కా కమిటీ డైరెక్టర్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే హైస్కూల్‌వీధి, బ్రాహ్మణవీధిలో బ్రాహ్మణ సంఘ నాయకులు రామ్మూర్తి, డాక్టర్ రమణరావు, సుజాత, గిరి, ఫణి భాస్కర్, నారాయణ, అశ్వర్థ, కృష్ణమూర్తి, కౌన్సిలర్ త్యాగరాజు పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో



పుంగనూరులో నేతల ర్యాలీ

గెలిపించాలని ఆపార్టీ నేతలు పులిచెర్లలో ప్రచారం చేశారు. జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, ఎస్ఎస్ రెడ్డిప్రకాష్, సర్పంచ్ రాణెమ్మ, అలీభాయ్, ఆనంద, కొండా మురళి, విజయకుమార్, వంశీ, ప్రభాకర్, నిరంజన్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, కేశవులునాయుడు, నాగయ్య,సైదులు పాల్గొన్నారు.

సదుంలో పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ..

సదుం: మండలంలోని తాటిగుంటపాలెం, నడిగడ్డ, జోగివారిపల్లె పంచాయతీల పరిధిలో మంత్రి సతీమణి పెద్దిరెడ్డి స్వర్ణలతమ్మ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎల్లప్ప, నారాయణరెడ్డి, అనితాకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలత, గిరిధర్ రెడ్డి, దేవేంద్రరెడ్డి, పుత్రాజు, నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పాలమంద పంచాయతీలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మాధవి, ఎల్లారెడ్డి, రవీకుమార్ రెడ్డి, విజయ్, వెంకటరాఘవులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



పులిచెర్లలో నేతల ప్రచారం



సదుంలో సోమశేఖర్ రెడ్డి



పుంగనూరులో బ్రాహ్మణ సంఘ నాయకులు

జగనన్నది సంక్షేమ పాలన



నాగంవాండ్లపల్లెలో సునీల్‌కుమార్ ప్రచారం

- చంద్రబాబుకు ఓటేస్తే జన్మభూమి పాలన
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

ఐరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది సంక్షేమ పాలన అని, చంద్రబాబుది జన్మభూమి కమిటీలతో ప్రజలను మోసం చేసే పాలన అని పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఐరాల, నాగంవాండ్లపల్లె పంచాయతీల్లో సోమవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగంవాండ్లపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేత పూజారి మోహన్‌రెడ్డి సునీల్‌కు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు హారతులిచ్చి విజయ తిలకందిద్దారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఇలాగే కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, సర్పంచ్ శ్రీనివాసులు, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, సింగిల విండో చైర్మన్ ధనచంద్రారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హారూన్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఢిల్లీప్రతాప్, నేతలు చలపతిరెడ్డి, నాగరాజ, రమాదేవి, చిన్నారెడ్డి, సురేష్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, సురేంద్రయాదవ్, రాజేష్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, నవాజ్, కృష్ణారెడ్డి, శేఖర్, రవిరెడ్డి, ధనంజయ, ప్రసాద్, దొరబాబు, మురళి, దేవేంద్ర, రత్నం, గణపతి, హరీష్‌రెడ్డి, భానుప్రకాష్, హరీష్‌రెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



బోడబండ్లలో లలితకుమారి ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ నేతలు బంగారుపాళెం, బీసీ కాలనీ, ఓటీకే స్ట్రీట్, వడ్డూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, ఉపసర్పంచ్ కామరాజు, కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఉష, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, సర్దార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు పాల్గొన్నారు. అదేవిధంగా బోడబండ్ల పంచాయతీలో సర్పంచ్ నిర్మల, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మొగిలీశ్వర, ఎంపీటీసీ హరి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. జగన్ మళ్లీ సీఎం కావాలని స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో ఆపార్టీ నేతలు పూజలు చేశారు.

మొగిలి వెంకటగిరిలో..

బంగారుపాళెం: మొగిలి వెంకటగిరి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి ఆధ్వర్యంలో



మొగిలి వెంకటగిరిలో నేతల ప్రచారం

ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని జొన్నగురకల పంచాయతీలోని గ్రామాల్లో, మిట్టపల్లెలో మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి జి. ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, తవణంపల్లె ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నేతలు గాంధీబాబు, పరమేశ్వరరెడ్డి, మధుకుమార్, ధనంజయరెడ్డి, పట్టాభిరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, పూర్ణచంద్రా రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, పాలాక్షిరెడ్డి, శివాజిరెడ్డి, మురుగన్, మునీంద్ర, శివాజి, లక్ష్మమ్మ, బేబీ పాల్గొ న్నారు. అదేవిధంగా టి.పుత్తూరు, అరగొండ, ఈచనేరి గ్రామాల్లో నేతలు ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంచారు.




బంగారుపాళెంలో నేతల ప్రచారం

పుంగనూరు.. అభివృద్ధిలో జోరు



పుంగనూరు మండలం నేతిగుట్లపల్లె వద్ద ప్రారంభానికి సిద్ధమైన రిజర్వాయర్





పుంగనూరు: పరశురామక్షేత్రంగా, చతుర్వేది మంగళంగా, కుంగనూరుగా, పుంగపూరిగా, పులినాడుగా రకరకాల నామాంతరాలతో క్రీ.శ.600లో పుంగనూరు ఆవిర్భవించినట్లు చరిత్ర చెబుతోంది. పుంగనూరును పాలేగాళ్లు పాలించారు. ఆ సమయంలో చోళులు పరిపాలన చేసినట్లు చరిత్ర పేర్కొంటోంది. కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన పుంగనూరు నియోజకవర్గంలో జమీందారుల పాలన కొనసాగింది.

పుంగనూరు ప్రత్యేకత

- పాడి ఆవులకు, చింతపండుకు పుంగనూరు ప్రసిద్ధిగాంచింది. 15,000 వేల మంది చింతపండు తయారీ కుటీర పరిశ్రమగా మార్చుకుని జీవిస్తున్నారు. ఇక్కడ 7 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయి. 15 వేల లారీల చింతపండును ఇక్కడ నిల్వ చేస్తారు.
- పుంగనూరు పొట్టిరకం పాడి ఆవులు ఇటీవల కాలంలో పేరొందాయి. రెండున్నర అడుగుల ఎత్తు మాత్రమే కలిగిన ఆవులు పూటకు లీటర్ నుంచి రెండులీటర్ల పాలు మాత్రమే ఇస్తాయి. ఈ పాలు ఔషధ గుణాలు కలిగి ఉండడంతో డాక్టర్లు ఈ ఆవుల పాలను తీసుకోవడం శ్రేష్టమని సూచిస్తుంటారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే పుంగనూరు జాతి ఆవుల సంతతి అభివృద్ధికి బాటలు వేశారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలో రూ.72 కోట్లతో అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు.
- జిల్లాలో 4వ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయం పుంగనూరు నియోజకవర్గంలోనే ఉంది. రూ.120 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు.

నియోజకవర్గ స్వరూపం

పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు, పెద్దపంజాణి, రామసముద్రం, చౌడేపల్లె, సోమల మండలాలతో ఏర్పాటైంది. తరువాత 2004 పునర్విభజనలో రామసముద్రం, పెద్దపంజాణి తొలగించి సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలను చేర్చారు. ప్రస్తుతం పుంగనూరు మున్సిపాలిటీ, పుంగనూరు మండలం, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలు ఉన్నాయి. విభజన తరువాత తొలి ఎమ్మెల్యేగా మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటికి మూడు సార్లు ఎన్నికయ్యారు.

1952 నుంచి 2024 వరకు ఎమ్మెల్యేలు

పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇప్పటి వరకు రెండు ఉప ఎన్నికలతో సహా 18 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు పుంగనూరు నుంచి 12 మంది అభ్యర్థులను అసెంబ్లీకి పంపిన ఘనత పుంగనూరుకు ఉంది. తొలిసారిగా 1952లో బాడాల క్రిష్ణమూర్తి రావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా 1,299 ఓట్లతో గెలుపొందారు. 1955లో వీరబసవ చిక్కరాయులు వైబీ స్వతంత్రఅభ్యర్థిగా 39, 938 ఓట్లతో గెలుపొందారు. అలాగే 1955లో ఏఎం. రత్నం కాంగ్రెస్ అభ్యర్థిగా 2107 ఓట్లతో గెలుపొందారు. 1962 లో 14,045 ఓట్లు, 1967లో 8,515 ఓట్లతో రెండు సార్లు వి. రామస్వామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1970 ఉప ఎన్నికలో 34, 593 ఓట్లు, 1972లో 22,757 ఓట్లతో జమీందారిణి రాణి సుందరమ్మణి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1978లో కెవి.పతి కాంగ్రెస్ ఐ ఎమ్మెల్యేగా 13,375 ఓట్లతో గెలిచారు. 1983లో బగ్గిడి గోపాల్ తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యేగా 18,082 ఓట్లతో గెలిచారు. 1985లో నూతన కాల్వ రామకృష్ణారెడ్డి 22115 ఓట్లతో దేశం ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో 10,597 ఓట్లతో, 1994లో 41,653 ఓట్లతో ఆయన మూడుసార్లు గెలుపొందారు. 1996 ఉప ఎన్నికలో నూతన కాల్వ అమరనాథరెడ్డి దేశం ఎమ్మెల్యేగా 30,046 ఓట్లతో గెలిచారు. 1999లో ఎన్.శ్రీధర్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా 5,746 ఓట్లతో గెలిచారు. 2004లో నూతన కాల్వ అమరనాథరెడ్డి దేశం ఎమ్మెల్యేగా 9,514 ఓట్లతో గెలిచారు. 2009 ఎన్నికల్లో డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా 40335 ఓట్లతో గెలుపొందారు. రెండవ సారి 2014లో 1,04,587 ఓట్లతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి మంత్రి మండలిలో అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో మూడవ సారి ఎమ్మెల్యేగా 1,05,934 ఓట్లతో గెలిచి, ప్రస్తుతం విద్యుత్, అటవీశాఖ మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పనిచేస్తున్నారు.

నియోజకవర్గ ప్రత్యేకతలు...

- పుంగనూరు నియోజకవర్గంలో 2019 నుంచి ఫిబ్రవరి 2024 వరకు వివిధ పథకాలలో లబ్ధిపొందిన వారి వివరాలు.

పథకాలు	లబ్ధిదారులు	పొందిన మొత్తం నగదు
1. అమ్మ ఒడి	23904	80,89,24,322
2. జగనన్న విద్యాదీవెన	17688	49,20,04,730
3. విదేశీ విద్యాదీవెన	0	0
4. రైతు భరోసా	37984	167,07,49,869
5. వైఎస్సార్ పెన్షన్ కానుక	43,309	382,40,97,075
6. వైఎస్సార్ చేయూత	23,742	69,08,83,946
7.వైఎస్సార్ కాపునేస్తం	2,704	5,47,52,216
8. వైఎస్సార్ వాహనమిత్ర	2,444	73,64,08,125
9.జగనన్న చేదోడు, నాయీ బ్రాహ్మణ, అర్చకులు, పాస్టర్లు, టైలర్లు, రజకులు	3,604	247,64,7156
10. వైఎస్సార్ ఈబీసీ నేస్తం	5340	83,98,08,020
11వైఎస్సార్ సున్నావడ్డీ రుణాలు	63,126	383,16,01,278
12. ఇళ్ల పట్టాలు	8,619	99,30,64,778
13. వైఎస్సార్ బీమా	1480	73,57,07,499
14.టిడ్కో గృహాలు	1536	లబ్ధిదారులు 1536
మొత్తం లబ్ధిదారులు	:	2,35,280 మంది
మొత్తం నగదు పంపిణీ	:	రూ.1492,56,49,014 కోట్లు